**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ**
**తేదీ : జూన్ 24, 2016**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము.
విజయవాడ.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : అనంతపురం జిల్లా పాల ఉత్పత్తి దారులకు ఎ.పి.పాడిపరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య చెల్లించాల్సిన సుమారు 14 కోట్ల రూపాయల బకాయి వెంటనే విడుదల చేయాలని, సేకరణ ధర తగ్గింపును ఉపసంహరించుకోవాలని కోరుతూ...**

వరుస కరువులతో రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాగా అనంతపురం వుంది. ఆత్మహత్యలు, వలసలు నిరంతరం కొనసాగుతూనే వున్నాయి. ఇలాంటి జిల్లాలో వ్యవసాయం తరువాత చేనేత, పాడి పరిశ్రమ ప్రధాన జీవనాధారంగా వున్నాయి. అనంతపురం జిల్లాలో ప్రతిరోజు 5లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నాయి. వీటిలో కేవలం 85వేల లీటర్లు మాత్రమే ఎ.పి డైరీ సేకరిస్తున్నది. మిగిలిన వాటిలో హైదరాబాదు, ఒంగోలు ప్రాంతాలకు ప్రధాన ఎగుమతి జరుగుతున్నది. రాష్ట్ర విభజన తరువాత పాల మార్కెట్‌ను పెంచుకునేందుకు చర్యలు తీసుకోకపోవడం, రెండు రాష్ట్రాల అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో పాల అమ్మకం సంక్షోభంలో పడింది. తెలంగాణ ప్రభుత్వం పాల కొనుగోలుకు ఆటంకాలు కల్పించడంతో జిల్లాలో పాల ఉత్పత్తిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిల్లుల చెల్లింపు, పాల సేకరణ తీవ్ర సమస్యగా మారింది. గత మూడు నెలలుగా సుమారు14 కోట్ల రూపాయలు పాలబిల్లులు రాక పోవడం వల్ల ఉత్పత్తి దారులు ఆందోళన చెందుతున్నారు.

ఈ సమయంలోనే ఎ.పి.డైరీ సేకరిస్తున్న పాల ధరను 21-06-2106 నుండి లీటరుకు ఐదు రూపాయలకు పైగా తగ్గించారు. గత నెల రోజుల్లో మూడు సార్లు తగ్గించారు. ప్రస్తుత ధర 16-02-2012 నాడు ఎపి డైరీ సేకరించిన ధరతో సమానమైంది. ఈ కాలంలో పశువుల ధరలు, దాన, గడ్డి, నిర్వహణ ఖర్చులు భారీగా పెరగగా ధర మాత్రం నాలుగు సంవత్సరాల నాటికి దిగజారి పోయింది. తగ్గింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకొని జిల్లా పాల ఉత్పత్తి దారులను కాపాడాలని కోరుతున్నాను.

జిల్లాలో పాల ఉత్పత్తిదారుల సంక్షోభాన్ని పరిష్కరించేందుకు క్రింది చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

**(1)** ఉత్పత్తిదారుల నుండి కొనుగోలు చేసిన పాలను జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్టల్స్, మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడి కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో పాల సరఫరా చేపట్టాలి.

**(2)** తిరుపతి, శ్రీశైలం, మహానంది, కసాపురంలాంటి దేవాలయాలకు ఈ ప్రాంత పాలను కొనుగోలు చేయాలి.

**(3)** పట్టణాలు, మండలాల్లో ఎపి పాల డైరీ కేంద్రాలు ఏర్పాటు చేసి మార్కెటును విస్తరించాలి.

**(4)** పాల పౌడర్, పాల ఆధారిత ఉత్పత్తులు చేపట్టేందుకు పరిశ్రమలను ఏర్పాటు చేయాలి.

**(5)** కర్నాటక, తెలంగాణ ప్రభుత్వాలు పాల ఉత్పత్తి దారులకు లీటరు 4రూపాయలు ప్రోత్సహక సహాయం చేస్తున్నాయి. ఆ విధానాన్ని జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితుల దృష్ట్యా అనంతపురంలో అమలు చేయాలి.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి